TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL
LIBRARY
OU_204863
UNIVERSAL
LIBRARY

పలితకేశము

కవి - రవి

[పద్యకావ్యములు]

కవికోకిల

దువ్వూరి రామిరెడ్డి

యువ బుక్ డిపో

మద్రాసు & తెనాలి

యువ ప్రచురణ

CHECKED 1958

Checked 1965

భారతినుండి పునర్ముద్రితము

బి. యన్. కె. ప్రెస్, మద్రాసు

అర్పణము

మరపగారాని తొలుప్రేమ మరవజేసి
చీకటింట గప్పుఁదివ్వె నెమ్మె నిలిపి
వలపుఁతిభూతి మల్లికావల్లి నాటి
బ్రతుకుబాటల పుప్పొడి పరచి, మరల
జీవితాశలు రెక్కాని చేసగిల్ల
భగ్నహృత్పాత్ర సంధించి ప్రణయమధువు
అంచుపొరలగ నింపిన అన్నపూర్ణ
కర్పణమొనర్తు నీకృతి నమలరక్తి.

పలితకేశము

"వేళ కన్నంబు దినుటయు, వేగు లేచి
చేనుచెట్లు విచారించు చింత లేక
పోయినను బోని, గడ్డంబు గొరుగుకొనగ
క్షౌర మొనరించుకొననైన దీరలేదె ?

తలపయి దువ్వెన మెదలిన
పొలకువ గనుపింప దెప్పుడు; పూర్ణంబుగ ట్రుం
కుల గూరియున్న దుస్తులు
వెలుగుం గనబోవు పెండ్లిపిలుపులనాడుఁ.

పగలు ప్రొద్దస్తమానము పడకపైన
బుస్తకము లిరుప్రక్కల బొరలు చుండ
జదువు చదువని యొండెద్ది సరకుగొనక
తలుపు బిగియించుకొన్న నాతరమె పిలువ !

ఏది యెటు లున్న, దినగండ మింక నొకటి :
పిలువ వచ్చిన గొంతుక నులిమివేయు
నంత కోపంబు సన్యాసులైన మేలు ;
ఎంత పొరపాటు సంసారియింట బుట్ట ?

ఆదిమత్త్వము మీయందు నలరెనేమొ !
మానవద్వేష మొక్కింత మతిని బడెనొ ?
నాగరకజీవనము కొన్ని నాళ్ళనుండి
వదలితిరి ; లేక మి మ్మది వదలెనొక్కొ ?

కవులు సౌందర్యరసపిపాసువు లటంచు
చెప్పితిరి మీ రొకప్పుడు చిత్త మలర ;
అట్టి రమణీయతాప్రీతి యట్టితలపు
లెటుల నావిరియైపోయె నింతలోన ?''

అని తన యభిరుచి దెల్పుచు
అని యననటు నన్ను దాకనాడుచు గోపం
బున కెడమీయని చిరునగ
వొనరిచి నను విగతబాణు నొనరిచె సతియున్.

కవి గ్రంథంబుల నోటుబుక్కుల దిరస్కారంబు సూచింప ది
గ్గున నొక్కుమ్మడి సందిటన్ జవిరి ప్రోగుంబెట్టి మేజాపయిన్ ;
వినయాచ్ఛాదనరక్షితంబగు దురావేశంబు వీక్షించి స్త్రీ
జనసైజంబు బ్రతిక్రియారహితచేష్టానైపుణిన్ మెచ్చితిన్.

ఏమనుకొందునో యనుచు నింతల నంతల దారసిల్లి నా
మోమున గోపచిహ్నములు మోసిడకుంటకు సంతసించుచుం
గామిని నీరముఁ బుఱుసు కత్తిని సబ్బును దర్పణంబు దా
నే మును సిద్ధపెట్టి యికనేని కడంగుడు 'షేవు' కంచనఁ.

ఆననము నద్దమున గాంచ, నలివపొడుపు
లన్నియు సహేతుకములుగ నాత్మదోచె ;
బుఱుసు గడ్డంబుపై బెట్టి నుఱుగుదేర
నఱుముచుంటిని ; భావంబు తఱుగుచుండె.

దారింబోయెడు బాటసారి యితర ధ్యానంబునం దుండ, గా
ల్జారఁ మేల్లనురీతి నామనము స్వేచ్ఛాపుష్పకం బెక్కి ది
క్పారంబుల్ కడముట్టుచుండగ హఠాద్భంగంబు చేకూరె; గ
న్నారం గాంచితి దెల్లనైన యొక కేశాంకూరముఁ మీసలఁ.

భరముగ గుండెలో నెగిరి పడ్డటు లయ్యెను; జవ్వనంపు బం
గఱు కల లెల్ల రెక్క లెదుగం బరతెంచెడు పక్షిశాబముల్
కరణి గులాయముఁ విడుట కన్నుల గట్టె; క్షణంబునఁ మనో
హరమగు జీవితాంబరము నంబుదకశ్మలమై కనంబడెఁ.

విరియు రేకుల మంచుతుంపురులు జార
బ్రొద్దువొడుపున జలిగ్రాగు పూవునందు
జీడపురు వొండు చేరిన జాడ తోచె
మీసమున దెల్ల వెంట్రుక మోసుగాంచ.

మున్ను ఎన్నెన్నొ మార్లు మోమోట లేక
కత్తిరించితి మీసంబు; కలుగ వెట్టి
మార్పు లాందోళనంబులు మానసమున;
అది సరక్షకపరభృతి మనుచునుంటి.

ఒక్కొకప్పుడు ఎందుకు నోదవపట్టి
యల్పవస్తువె ప్రముఖముగా నదనుబట్టి;
నల్లవెంట్రుక మొట్టిక దెల్ల నౌట
సకలమానవ సంసార శాస్త్ర రహస్య.

చెలి యది గాంచి సంబరిహసించునో యేమొ! జపాసుమాంతరో
జ్జ్వలమధురాధరాంచల లసస్మృదుహాసము మందగించునో!
యలకువ చూపి వచ్చె ముసలాతడటన్న సిరాకృతిన్ నను
జులకన సేయునో యనుచు స్రుక్కి సమేపము, ధైర్యమూనితిన్.

ఏమి పొరపొచ్చె మెఱుగక యిన్నినాళ్లు
ఆలుమగలము దాంపత్య మనుభవింప
బానకములోన బుడకట్లు వచ్చినావె
తెల్ల వెండ్రుక, సీతస్పదీయ, నేడు.

దానిని గాంచినయంతనె
మానసమున ద్వేషవహ్ని మల్లడిగొన నే
బూనితి జేతం గత్తెర
ఖూనీసేయంగ దొడరు క్రూరునిభంగిన్.

"ఆకుమరంగు పండుటాకుల నత్తులకుం గనరాక యొంటివై
నా కను బ్రామి మాటున మనం దలకొంటివె యిన్నినాళ్లు; నా
సాకతమైన నెంచవు; విచారము లేక వధింతు నంచు నే
వాకొని కత్తిరింప, నది పాయక లోపలజిక్కి బ్రేలుచున్.

నను గని "యో వెడంగ, యిది నాయమె యొంటరినైన నన్నులో
గనికర మేమి లేక చిఱు కత్తెర నొత్తితి వంత బోయునే?
దినదిన జృంభమాణముగ తేజు దొలంకెడు మచ్ఛరీర వ
ల్లిని మొదలంట గోసి వెడలింపగ సాధ్యమె యెట్టివానికిన్?

నేడు ఛేదించితివి, రేపు చూడు నన్ను
వేలువిధంబున మోసెత్తి తొంగిచూతు ;
బృథివిజనులకు గాలంబు వేయుచున్న
ప్రశ్నగుర్తును, బదులేమి పలుకగలవు ?

శత్రువునుగాను, మానవమిత్ర మాదు ;
సత్య మెరుగ, దమోరుద్ధ చక్షులైన
వారికి వెలుంగు జూప నవ్యాజకరుణ
గాగడా పట్టుచుందును గాలనియతి.''

అని యిటు ప్రేలెడు వెండ్రుక
తునుకం గని యంటి ''నోసి, తోరపుగర్వం
బున దేవదూత వీవే
యనుకొని రక్షించుమూట లాడెద వరరే !

కొలదియెఱుగని యుద్ధతి ! గొర్రెతోక
యెంతయెదిగిన లోడి తెడే ! యింకనైన
బుద్ధితో నోరువాగక పోదువేని
పరువు దక్కును ; లేక, దెప్పరము దక్కు.''

అనుచు దిరస్కరింప రవమైన మనంబున జిన్నవోక రె
క్కొని యది పల్కె : "మిమ్ము నన గూడదుగాని కవీశులార; మీ
రనినటు నేను నల్పతరమైన, ననుం బరిమార్చలేని మీ
ఘనతయు బుద్ధివైభవవికాసము లంతకు దక్కువేగదా ?

మాటకుఁ మాట తర్కంబు మదులుదాటు ;
నుడుకుమాటల నేమి ప్రయోజనంబు ?
కాలసమ్రాట్టు నిత్యకైంకర్యమందు
మెలగుచుండుట ఘనులము మేము కామె ?"

కనివిని యెఱుగని వెంట్రుక
మొననిక్కను డంబురంబు మురళించుటలున్
వినివిని యచ్చెరువందుచు
బనిదోపక యుంటి రిచ్చవడినవిధానన్.

"కనుమోయీ, యిల రాజ్యభోగములు సౌ
    ఖ్యంబుల్ గృహారామముల్
ధనధాన్యంబులు బంధుమిత్రులును గాం
    తాపుత్ర సౌభాగ్యముల్

పౌనరన్, సర్వము శాశ్వతం బని తృష్ణా
లోలాంతరంగంబునన్
దినముల్ పుచ్చెదు మూఢమానవునకున్
దీపంబు నందిచ్చెదన్.

చెలువలు ప్రేముడింగదుము చిక్కని కౌగిళులన్ సుఖించి ని
చ్చలు మధురాధ రామృతరసంబున మత్తిలి యౌవనంబుని
శ్చల మని యెంచ కామపరిచర్య యొనర్చుచు భావికాలచిం
తలు తలపెట్టబోని పశుతత్త్వ నినిద్దుర లేప నచ్చితిన్.

కాలరథప్రచార మొక ఖండనిమేషము నాగ బోదు భూ
పాలుని యాజ్ఞకుం, బరమభక్తుని మ్రొక్కుకు, దిక్కు లేని చం
డాలుని కంటినీటి కెరటాలకు; గాల మమూల్యమోయి, యా
కాలుడు రాకమున్నె వెనుకందగు విస్మృతజీవితార్థముల్.

ధనధాన్యంబులు కూడబెట్టి కుడువన్ దానంబుసేయన్ మనం
బున రాకున్కి శ్రమంబె నీకు దుదకుం బ్రోగాను; నిల్లెందరో
ధనికుల్ దాచిన పెన్నిధుల్ పరులచేతం జిక్కి భోగింపరే?
తిను, వెచ్చింపుము, దానమిమ్ము ప్రమిదన్ దీపాంకురంబుండగన్.

ధనము గలవార లెందరో
మని చచ్చిరిగాని వారి మాటయు గలదే?
జనహితకార్యంబులకై
తను ధనము లొసంగ గీర్తి దనరదె చిరమై?

గడియారంబున టక్కుటక్కుమని వేగం గొట్టు శబ్దంబువెం
బడి నాయుష్యము ఒక్కటొక్కటిగ సోపానంబులన్ డిగ్గు; నా
త్తిడులన్ శక్తియు సన్నగిల్లె; బరసందేశంబు రానున్న దో
బడుగా, యీపదినాళులైన విడకే పాథేయ మార్జింపుమా.

పరులను నోరుగొట్టి పలుపాపముల న్నిరతం బొనర్చి ని
ష్కరుణముగా దరిద్రులను గారియవెట్టి ధనంబు గూర్చి కొ
ప్పెరలకు నింపి చూచుకొని ప్రీతి వహింతువు; వారసుల్ నిరం
తరమును నీదుచావునకు దైవము వేడుదురోయి లుబ్ధుడా.

ఆర్జనంబున కెపుడు వ్యయంబె లెక్క
వ్యయమునకు మంచి వినియోగమాట లెక్క
అది యిదియు లేని యధను నిరర్థ జీవి
పుట్టి చచ్చిన లాభంబు కట్టిరాదు.

ఎందరు నెందరో మహితు లీయిల బుట్టియు గిట్టినారు; వా
రందర పాదలాంఛనము లంకితమయ్యె యశఃపథంబునన్ ;
ఇందనుకన్ సగంబు గతియించెను జీవిత; మే మొనర్ప కే
మ్రందిన నేమి నిల్చును ధరం బెనుదోసెడు బూది దప్పినన్ !

ధనము గడింపవచ్చు, సతతంబు సుఖింపగవచ్చు, జీవితం
బున నివియే సమస్త మన బోలునె? యిందుల గాటిగేటు దా
టిన గొరయాన దెయ్యది? గడించినజ్ఞానమె యాత్మ నంటి వ
చ్చును బరలోకమందయిన; జొప్పరిపై చరియింప మేలగున్.

దైనికావశ్యకంబులు తక్కునైన
జ్ఞానసంపాదనమునకు గాల మబ్బు ;
పూరిగుడిసెల నివసించి పూర్వఋషులు
ఉపనిషచ్ఛాస్త్రముల బ్రజ కొసగ లేదె?

ఆసలు పెంచి తీర్చుకొన నర్థము నెట్టులో సంగ్రహించు నా
యాసముతోడ జీవితము నంతయు బుత్తువు ; నీదుచర్య వ్య
త్యాసములేని యంత్రగతి యౌ; జననంబును బెండ్లి బిడ్డలున్
గ్రాసనివాస; మంత దుదగాంచు జరిత్రము మృత్యుపూర్తిగన్.

దినమున కొక్క పూటయిన దిండికి లేక దరిద్రమానవుల్
వనరుచు నుండ నీధనము వాసనకట్టు బిగించికట్టి యే
యనుభవ మొందబోయెదవో? యందర బీదల వేడియూర్పులం
దనరు దవాగ్ని నీబ్రతుకు దగ్ధముసేయదె యొక్కపెట్టునన్ ?

తేటనీరము పైదేలె, దిగెను జిడ్డు
అడుగునకు ; నెల్లకాలంబు నటుల నుండ ;
దించుమించుల సరిదిద్ద నెప్పుడైన
విశ్వవిప్లవశక్తి యావిర్భవించు.

కాల మెన్నడు నొకరీతి గడవబోదు
తారుమారులు సహజంబు ధరణియందు;
అతిగ మెక్కి యజీర్తిని అడలువాని
మెసవుటకు లేనివా డాక్రమింపవచ్చు.

ఎందరెందరో నరపాలు రేలినారు
మిసరు ఫారోహు కనుబొమ్మ మెరయుచుంటి;
సీజరుని బట్టతల నొంటి జేరియుంటి
కైసరులడాయిమీసాల గడలుకొంటి.

నాటినుండియు నేటికి నాకు దెలియ
నట్టి రాజులు రాజ్యంబు లవని లేవు;
అరసినంతకు నొక్క సత్యంబు గలదు
జనుల బాధించు నృపుని రాజ్యంబు గూలు.

ఈ ప్రబోధమెల్ల నితరులకే యని
యనకు, నీకు సైత మన్వయించు;
బరహితోపదేశ పాండిత్య మని యెంతు
వేని, దాన నాకు హాని లేదు.

పది పదునాల్గు వర్షముల పాటు కలంబును ముట్టకే సుఖా
స్పదమును నిర్విచారమగు వ్యర్థపు సోమరి జీవితంబు నీ
కొదవెను; నేనుగూడ మొనయెత్తితి; నిద్దుర మేలుకొమ్ము; నీ
యెద జిగిరించు భావముల కిమ్ము మనోహరరూపసంపదల్.

ఒక వేళం బదునైదువత్సరములన్ యుష్మద్ద్యుతీపూర విం
తక యున్నం బదివేలు; గాలిబయలం గంపించు దీపంబుగా
దాకొ జీవాత్మ; యవజ్ఞ చేసి యవకాశోత్సాహముల్ కాలహిం
సకు గాల్చాపితి, వింకనైన గవితాసాంగత్యముం గోరుమా.''

పలితకేశము నన్నిట్లు పలుకరించి
మరణభయము ప్రదర్శించి మందలింప
నిట్టు లంటిని నవ్వుచు: "నెంత పెద్ద
వేత్త వైతివె నీబూది పెన్నగలయ!

జనన మొందిన ప్రాణికి జావు నిజము;
చావు చావని భయపెట్టలేవు నన్ను;
జావకే యుండినన్ శిలాశాశ్వతముగ
దాతముత్తాత లెచ్చట దాగినారు?

మరణము భౌతికంబగు నస మారుపు; దానికి జింత యేల? యు
ర్వర ధనధాన్యభోగవిసరంబుల బంధుల నాలుబిడ్డలం
దిరముగ వీడలేని యెదతీపులు వాంఛలు సందడింప ని
ర్భరమయితోచు మృత్యుపరిరంభము సత్యమెరుంగకుండుటన్.

ఐన ననురాగసూత్రాల నలవికొలది
లాగినను ద్రెస్సిపోవక సాగుచుండు;
కన్యనంతటివానికి గరగ మనసు
అత్తవారింటికి గుమారి నంపునపుడు.

2

బాతు జలమున నీదియు బత్తుములకు
అంబుబిందువు లెప్పుడైన నంటుకొనవు;
కార్యమధ్యస్థుడయ్యు నిష్కామకర్ము
డంటి యంటక యాశల నతకరించు.

నేను మరణింప బోనోయి, మేను మడియు;
అదియు మొదలంట నాశనమగుట లేదు;
మొదటి యణుయోగమున నూర్పులొందవె;
నంతె; కాటిబూడిద సత్తువ గరిక పొదలు.

హిమశిలను నీరు నావిరి యిమిడియుండు
పగిది స్థూలాంగమున సూక్ష్మభాగ ముమరు;
దృశ్యమూర్తి నశింప నదృశ్యమూర్తి
మిగిలియుండును, మనసుతో దగిలియుండు.

నాట్యరంగంబునం దెర నడుమ దింపి
మరల నెత్తెదునందాక తెరపిరుండ
జరుగు కార్యములన్ని ప్రేక్షకులకంట
బడనియటు మరణోత్తరాశ్వాస మలరు.

'మరణభయంబు నాకు నణుమాత్రము లేదు; మదీయజీవసం
భరణభయంబె యెక్కు'డని పల్కెను ఉమ్రఖయాము, దానిలో
బరమయథార్థజ్ఞానము ప్రపంచితమయ్యె; జగత్సమస్తలం
బురి విడదీయలేక కనుమూసిన నయ్యవి వీడిపోవునే ?

ఇష్ట ముండిగాని లేకయో గాని నిచటనే
చెదరిపడినార మైహికజీవితమున ;
పరిసరంబుల కలవాటుపడకయున్న
నిల జనించినఫలము గ్రహింపగలమె ?

అన్నమో రామచంద్ర యం చడలువాడు
పరసుఖంబుల జూప సంబరముపడునొ ?
ప్రాణికోటుల కన్న మావశ్యకంబు ;
గాలిపిడికెళ్ల నెవ్వరి కడుపు నింపు ?

పుట్టిపెరిగితి; నొకకొంత పోయె వయసు ;
ఈప్రపంచానుభూతి యంతెంతొ కలిగె;
ఎన్నొ మాతాతముత్తాత లెరుగనట్టి
యంత్ర తంత్రము లక్కరయయ్యె నేడు.

ఫోను రేడియో కారు విమానములును
దేశకాలదూరత్వ సంస్థితుల మార్చె ;
మున్ను కూపస్థమండూకములుగ నున్న
యఖిలజాతుల భావైక్య మవతరించె.

రామరావణరణము, కౌరవుల పోరు
సర్వనాశకముగ నేడు జరుగుచున్న
రూసుజర్మనుసమర నిర్యాసనమున
కడలిలో నీటిబుడగలకరణి దోచు.

ఇట్టి వెన్నెన్నో యనుభూతు లిలనుగలిగె ;
బాల్యముననుండి యలవాటుపడుచువచ్చె ;
జచ్చి పరలోకమున గ్రొత్తజన్మమెత్తి
నలవరచుకొంపు నచటిమర్యాద లెట్టులె.

పరము సత్యంబె యైనను బరముకొఱకు
నిహసుఖంబుల బలియీయ నేల చెప్పుమ
పరము లేదని ఖయ్యాము పల్కెగాని
అట్టి యవకాశమే నెన్న డవగణింప.

ఇహాపరంబులరెంట గ్రహింపగలుగు
నఖిలసుఖదుఃఖముల నేను అనుభవించి
పుట్టెదను మళ్లి మా మాతృభూమియైన
భారతా ఖండమండలభవ్యసీమ.

జాతి ముకుళితభావవిప్రయుక్తి
స్వార్థపరతంత్రమైయున్న సమయమందు
మరణభీతి దుర్వారమై మల్లడించు ;
గర్హ్యదాస్యంబు స్వాభావికముగ దోచు.

ఉపనిషత్సారసందేశ ముజ్జ్వలాసి
కఠినధారాతళత్తళల్ గలసి పాఱు
నమృతగీతస్రవంతి రూపందుకొన్న
ఆర్యభువి మృత్యుభీః నింద్యంబుగాదె ?

ఇప్పుడప్పుడె ముక్తి నే నిచ్ఛగింప ;
ఎన్నికోటుల యేండ్లో యీపృథివి ప్రబలు ;
వేయిమార్లైన జన్మింప వీలుపడిన
బ్రతితడవ గోరుకొందు నీ పావనోర్వి.

అన్నికోట్ల ప్రజలు బద్ధులై శ్రమింప
నేనుమాత్రము ముక్తి వాంఛింపనేమి ?
అవయవంబులు కొన్ని దేహంబునందు
ప్రమద మొందునె యితరవి బాధపడగ ?’’

అని పలుకగ విని వెంట్రుక
తను బరిహాసంబుచేసి నవ్వుచు ననియెం :
‘‘కనుగొంటి నీదు కోర్కెలు ;
మనుజుడు స్వర్గంబుకోర మానునటోయీ ?

యజ్ఞములు చేసి కర్మల నాచరించి
సురపతిని దృప్తిపరిచిన సోమయాజు
లెల్ల రంభాదిభోగినీపల్లవాధ
రా పరీరంభ కాంక్షులై చారె దివికి ?

తరళకిసాలకల్పకలతాసుమజాలము రాల్చు పుష్పవృష్టిం
బొరలుచు స్వర్ణదీజలజపుంజములం జెరలాడి శీతశీ
కర పరిసేచనంబుగాని కమ్మని తెమ్మెర వేగుప్రొద్దులన్
నెరసెడు నాకలోకరమణీరజనీశ్రమతాపహారియై.

దురమున గోపుతూపు వెనుదూయగ బాయగ లాగి దాని గ్ర
మ్మర నరి నేయు బాహుబలమాన్యులుశూరులుయుద్ధభూముల౯
మరణము నొంది నిర్జరవిమానములన్ దివి జేరి జారిణీ
పురమున వాడవాడలను బొంచుదు రచ్చరపూవుబోండ్లకై.

గాంగసైకతముల పెరగంటిచెలులు
కాముకులగూడి చరియింత్రు కమలషండ
మండితోత్తుంగవీచీప్రకాండపటలి
శిశిరశీకరమౌక్తికశ్రీలు చల్ల.

అమరవనాంబుజాకరమునందు దిగంబరలైన యప్సరో
రమణులు క్రీడసల్పుచు దరంగములం జెరలాడగన్ సమీ
పమున మెలంగు కాంతు లగపట్ట సరోరుహిణీకదంబ మ
ధ్యమున మొరంగి పుష్పనిచయంబుల గన్గొనరా రభిన్నత౯.

పొలుపుగ బూలు పాలవలపుల్ చిలికించుచు రెమ్మరెమ్మలన్
బలకొన, నల్లిబిల్లిగొని వల్లిక లల్లులు వెట్టుటన్ రహః
స్థలు లయి, ప్రేయసీప్రణయదాస్యము గోరెడి వల్లభాళికిన్
నెలవులుగా సరోవరమునీట రహించు లతాంతరీపముల్.

అంచబోటి సరస్తీరమందు మంద
మందగమనంబునం బోవు చంద మరసి
యచ్చరనెలంత నడకయొయ్యార మరసి
యించు మించుల దేల్పులే కేగు బ్రియుడు.

చల్లవెన్నెల గాయు ప్రశాంతనిశల
బూలతేపలపై నెక్కి పూవుబోండ్లు
కాముకులు తెడ్లువేయ గంగాస్రవంతి
జలవిహార మొనర్తురు చెలువ మొలయ.

ఉంగరాల్దిరిగి లే బంగారునొసలిపై
దొరలు కస్తూరి ముంగురుల తీరు,
కాటుకచీకటిం గలసి రెట్టించిన
కడగంటి చూపుల కమ్మదనము,
పరికిణీ వలిపెంబుపయి వెల్లివిరిసెడు
నొడలిచాయల దేటపడిన సొబగు,
చిగురాకువాతెర యెగబోయు కెంజాయ
చెక్కుల బ్రతిఫలించిన పసందు

చెలువ మొండొండు వలరాచములికిగాగ
గాముకజిగీషతో రంభ కదలినపుడు
ఒక్క క్షణమైన బరికించియుండువేని
మరల భువి బుట్టు మాటలుమానుకొనవె.

హరిణి, మనోహరి, చంచల
హరిణస్ఫుటనేత్ర, నందనారామమునం
దిరుగుచు బూవులుగోయుచు
మురియుచు హరియించు దబిసిముచ్చులమనముల్.

పలుకుపలుకున దేనియ లొలుకుచుండ
నవ్వునవ్వున మాధురి నివ్వటిల్ల
జూపుచూపున వలరాజు తూపులేయ
గులుకులాడి తిలోత్తమ వలపు జూపు.

జరిపుతాణీపైట జలతారుపావడ
        కుచ్చెళ్లు గుబురులై గునిసియాడ,
చెండంటి వరుగెత్తు చిడిముడిపాటులో
        నోరపమ్యైక కాపుదారి సడల,

తలవెంట్రుకలు వీడి నెలదేటి తెరలట్లు
తరగలై గాలిలో నెగురుచుండ,
చిరుచెమ్మటలు ముత్తెసరులపోలిక చెక్కు
టద్దంబులకు వింత యందమొసగ,

కాముకుల గుండెనే చెండుగా నొనర్చి
యాడుచున్నయా యూర్వశి యనుని మేన
భిన్నభిన్నాంగ భంగుల జెన్నుచూపి
కొల్లగొను నెట్టిసంయమియుల్లమైన.

శాపానుగ్రహ శక్తిస
కోపోద్దీపిత మనస్కు ఘోరసమాధి
వ్యాపృతు విశ్వామిత్రుని
లోపరచుకొనెఁ గణంబులో మేనకయున్.

ఎర్రగుట్టిన గాలంబు నేసి చేప
లాగు రీతి ఘృతాచి విలాసవీచి
ఎర్రవాతెరతరితీపు నెరను జూపి
యనువుకాండ్ర నెడందల నపహరించు.

గోచి బిగియించి తపసులై కూరుచుండి
పవన పర్ణాంబు భక్షులై బ్రతుకు మునులె
యచ్చరల మోహవాగురలందు జిక్కి
కలుచవారక నిర్ముక్తి గాంచినారె?

నీవన నెంత, నాకరమణీమణి యొక్కతె యోరచూపులం
జేవిరితో గపోలముల జిట్టకముల్ పచరించి నొక్క మో
హావిలమై హృదంతరము, అంగము కాకరకాయచందమై
చేవ దొలంగి వే పయటచెంగును బట్టవె? రంగు చూపవే?

అమృతము పానముసేయుట
అమరులకున్ క్షుత్పిపాస లడగు సలంబుం
గమనీయభోగ మొదవును;
కుమిలి జరామరణబాధ గుందరు వారున్.

ఆరు ఋతుదశ లేకమై యలరుచుండు;
రేలు కలనాళ్లు వెన్నెల పాలు చిలుకు;
దుఃఖ మన మందుకేనియు దొరక దచట;
అంతరము లేని ప్రణయసౌఖ్యంబు లొదవు''.

అని యేమేమో వర్ణిం
పను గుటకలు మ్రింగుచున్న పండిన నెరకం
గని యంటి : ''నీవు రూపిం
చిన యాజీవితము నాకు జీదరగొలిపెఁ.

ముక్తివాంఛింతుగాని యామొగము మొత్తు
అమరపురి జేతికర్రతోనైన నంట ;
వలపుపస్తులు, కడుపుకొండలము గన్న
చెనటి కవిగాడు దాని సృజించియుండు.

ఆ కవికి వివేకింప లోకానుభవము
లేక యుంట యథార్థమా; లేకయున్న
ఏకతానంబునఁ మార్పులేవి లేని
యట్టి కొరగానిబ్రతుకున కాసపడునె ?

దుఃఖముండక సౌఖ్యంబు దోచుటెట్లు ?
కాంతి యెటు లూహ్య మౌను చీకటులులేక ?
తారతమ్యము కనుగొన దరమె మనకు
దుదకు సరిపోల్చ రెండువస్తువులు లేక ?

భూపతుల కోశములు కొల్లవోవ ధనము
గాంచి, మేకల జంపి యజ్ఞము లొనర్చి
నేయి త్రావక మంటపాల్సేయు టెల్ల
దండులంజెల పడుకల బండుకొననె?

యుద్ధమున జచ్చి వచ్చిన యోధు లచట
కత్తి డాలు డవాలుతో గండుమెరసి
వేల్పు చెలులిండ్లు ముట్టడివేయ, వృద్ధ
సోమయాజుల కవకాశ మేమి యుండు?

రాసుజర్మనుదురమున గోసయిాక
తెత్తుసోల్దారి నాక్రసి నెరుగబోము;
అచట గోటానుకోట్లుగా నంతరించి
స్వర్గమునకు వచ్చెదరో యచ్చరలకొరకు?

నెలలకాలము రణభూమి నిలచి యుండి
ఆడుమోమును గలనైన నరయనట్టి
మొరకసోల్దారిమూక నాముద్దుబోడు
లారుగురు ఎంత యెంతని యరసికొంద్రు?

అలరులపుప్పొడిం బొరలి యల్లన గమ్మని తావు లీనుచున్
మెలగెడు గాంగశీకరసమీరము వారి నిశాపరిశ్రమల్
పోలియ జరించు నంటి; విక కోటుల తాపము దీర్పగాద్రవే
య లయకరుండను రెక్కల సాంద్రిశముం గదలింప రావలెన్.

భగముతై తోచు నిట్టిగా ప్రవముల
దెచ్చిపెట్టిన హిట్లరు దిట్టసోసి
పడుక తప్పించుకొనెడు నుపాయములను
అరయుచుండురుపో వేల్పుటతివ లిపుడు.

అమరపురీవిహారముల నచ్చట తోటల నాటపాటలన్
రమణుల యందచందముల రమ్యములౌ జలజాకరంబులన్
విమల వియర్ఝురీ చలిత వీచుల, సైకతవీథులన్ మనో
జ్ఞముగ వచించినాడ; వవి కంటికి గ్రొత్తలె భూతలంబునన్?

పుడమిపయి సౌఖ్యములు లేని పూర్వకాల
మందు సృజియింపబడియె సురాలయంబు;
దాని నేటి ప్రపంచముతోన బోల్ప
బ్రాబడినరీతి గన్పట్టు బ్రభ దొలంగి.

నీవు నోరూరునట్లు వర్ణించినట్టి
వాసవపురీసుఖంబు మద్రాసుబీచి
యిసుకపరపుల బన్నుండ నెదదోరంగు
హాయికంటెను గమనీయమగునె చెప్పుమా.

కరము విశాలమై మెఱుగు గారెడు తారుపథంబు క్రేవలం
దరువులు, పూలుపూచిన లతావలయంబులు, తోటమాలి క
త్తెర మెదలించు నేర్పుమెఱు దీర్చిన పూవులచెట్ల రూపముల్
పరగును దర్శనీయముగ బ్రక్క విహారము సేయువారికిన్.

కురులను దువ్వి యల్లికల క్రొవ్వెదచుట్ట రచించి, పూవులం
దురిమి, మొగంబునన్ వలచు ధూళులనద్ది, హిమం బలంది, చం
దురతిలకంబు దిద్దికొని, తొంగలి రెప్పల యోర గాటుకం
జరిమి, కరాచిచీరలపసం దొలయం జరియింత్రు కోమలుల్.

హాఱువుగ బాహుమూలముల కవ్వల నంతమునొందు 'బ్లౌజు' త
త్పరిసర మోహనప్రకృతి దాపక చూప, నిగారిపైటచెం
గరవిరి చన్నుచట్ట సగమందున నెక్కొని పిన్ను బాధతో
దెరలకయుండ బూటునడ తీరున వత్తురు కొందఱంగనల్.

జలజకర్ణిక జుట్టు కింజల్కము లటు
వెనుక జుంజురువెంట్రుకల్ గునిసియాడ
ఆడుమగతనంబులు నేకమైన పడుచు
వెడలు డెరచాపలెత్తిన పడవవోలె.

భాంకృతులతోడ మోటార్లు వచ్చి నిలువ
సొగసుసరకులు బీచికి డిగుమతియగు ;
ముసలిమగని రక్షణము వెక్కసముగొలుప
ఓర విడివడి మున్నేగు యువతి యొకతె.

అరుణుడు పశ్చిమాద్రిశిఖరాంతరుడైన రథాంగయుగ్మముల్
విరహమునం బరస్పరము వేచుచు రోసెడిభంగి బ్రేయసుల్
తిరుగుచు గుర్తుపట్టుల బదేపదిచూచి నెలంత రాని జా
డెరుగక దారిబోవు పెరయింతుల జూతురు కాంతకోసమై.

మగల వరియించు చదువరి మగువలకును
యువతులం గోరు విద్యార్థి యువకులకును
వలపు పందేరములు పంచు తలపుతోడ
రతిమగండు వసించు మద్రాసుబీచి.

అల రెలప్రాయపుంగొమరె లొప్పుల పొంతల బీచి కాపిహో
టలి నుపవిష్టులై తినుబెండంగు తెరం గరకంట జూచి క
ప్పుల నెలకొన్న కాపి యల పూవులవిల్తుని మావిగుత్తులన్
జలజల నుట్టు తేనియల జాలని క్రోలును రచ్చటన్ యువల్.

మిసమిసలాడు వర్ణముల మీసము లా జలజంతుశాల గూ
ర్చిన పసుగాజుకొప్పెరల చెన్నొలయం జరియింప, దమ్ముగాం
చ నచటి కేగినట్టి యలనాగల చీరల వర్ణసంపదల్
తనువుల బింబితం బయి ప్రతారణచేసె నసంగ సొంపిలున్.

కాలేజవిడుదల గాంచుటే తడవుగా
నలవోక నరుగు విద్యార్థితుటుము
పగలెల్ల లేఖినీ బాంధవ్యమున బుచ్చి
యూరడవచ్చు నుద్యోగిజనము,
ఆలుబిడ్డలకు దోడయి రేడియో విన
నల్లన నేగు గృహస్థుగణము,
పట్నంబు వచ్చిన పను లెల్ల ముగిసిన
హాయిగా దిరుగు పరాయిజనము,

కడలితరగల తుంపురుతడిని మోచి
మేన జందన మలదు తెమ్మెరలు వీవ
చిగురుటిసుకల బన్నుండి సాగియుచుండ
అమరలోకసుఖంబేల యాసపడగ ?

గాలికిం జలరేగి లోలమై కెరటాలు
        తుంపురుముత్యాలు తొలకరింప,
చెరచాప లెత్తిన తేపలు రాయంచ
        లంతలై యలల ద్రుళ్లింతలాడ,
సంజకెంజాయలు జంపుగా బింబించి
        రుధిరాబ్ధి గగనసారూప్య మంద,
చెలువారి తూర్పు మిన్నులువడ్డపట్టున
        శీతాంశుబింబంబు జేవురింప,

పగటి పరుసన మెలమెల్ల బిగివిసడల
జల్లవెన్నెల లెల్లెడ నల్లుకొనగ
నవ్యరసవాద పరివర్తనంబు గాంచి
చీచి మోహనదృశ్యమై గోచరించు.

చంద్రబింబమునుండి యా జలధితటము
వరకు వజ్రాలరస్తాను పరిచి పెనగ
భంగముల బండువెన్నెల ప్రతిఫలింప
గడలి కొక క్రొత్తయందంబు గడంచుకొనును.

తారకల తోరణంబులు చారుదీర్చి
దారి కిరువంకలం గట్టినారో యనగ,
జారువిద్యుత్ప్రదీపికాస్తంభ రాజి
కృత్రిమసుధాంశుకాంతి రహింపజేయు.

ధరపయి నూత్న నాగరకతావిభవంబులు యంత్రసృష్టి య
బ్బురముగ వృద్ధిచెంద, నెటుపుట్టెనో యట్టులె స్వర్గముండె; స
త్వరముగ దానిలో నభినవంబగు మార్పులు సేయకున్న నా
కరమ ధరామనోహరతకంటె గృశించు క్రమక్రమంబుగన్."

"ఇన్ని డంబాలు గొట్టితి వింతసేపు
జర మృతిని బాపు నమృతరసంపుటూట
కల్పతరువు చింతామణి గలదె మీకు?"
అనుచు వెంట్రుక ప్రశ్నింప, నంటి నేను.

"అప్పుడొక్క విశ్వామిత్రు డవనియందు
సృష్టికిం బ్రతిసృష్టి రచించెనంట;
నేడు జరుగు కృత్రిమాసృష్టి నేర్పుమెఱయుని
సకలదేశ రసాయనశాలలందు.

శాస్త్రవిజ్ఞాన మద్భుతసరణి బెఱుగి
మానవుఁ డొనర్పలేని దేదేని గలదె!
మచ్చుక్రొవ్వుల జీవాణుమార్గ మరసి
చేతనము గొన్ని యేండ్ల సృజింపగలరు.

స్వర్గము నధఃకరించి మీచోటినేల
చుక్కలంటగ బైకెత్తి జోద్యమయ్యె;
నాక మొల్లవయేని యానరకమొకటె
మిగిలియుండు; నదే నీకు దగినతావు.

జ్ఞప్తిచేసితి వన్నెల్లె సమయమునకు,
వాంఛ గలదోసి నాకును: స్వర్గమందు
నిష్క్రియాజీవితముకంటె నిరయమందు
సత్యమార్గ ప్రచార సంసక్తి మేలు.

ఇచటి పల్లేరుగాయలు, నిచటినూనె
యిచటి మొసళులు పాములు వృశ్చికములు
ఎప్పు డెట్టుల నచ్చోటి కేగ నన్న
విషయపరిశీలనము చేయ వేడ్క గలను.

అదియే కాదు, మహాకఠోరతరశిక్షాభీలదార్ఢ్యంబునం
జడులై కష్టములొందు నాగరికవాసుల్ స్వప్నబంధంబులం
జిడుముం లేక నిరాశులై యమానుషఘటోత్సేకంబు సైరించి యా
పదలం బొందెడువారి లాత్మబలవిస్ఫారంబు నిద్రించుటఁ.

మధ్యయుగ నిరంకుశ చోర మండలేశ
వికృతశిక్షా స్మృతి ప్రతిబింబ మైన
నరక రాజ్యంబు. ప్రజలు విజ్ఞానకాంతి
బడయునరకు బునాదులు సడలకుండు

ఆత్మకృత మోహనంబున నంధు లగుచు
దరళపాండిత్యనిశ్రేయసతంతుజాల
జాలమున జిక్కి వెలువడు వీలు లేక
పసిపికాచను బురుగుల్లు పట్టనడిరి.

నరకమున కేగి యచటి మానవుల కొక్క
చిరరహస్యంబు జెప్పిన, జిహగుబాదల
నిప్పు పడి నాలుకలు చాపి నెరియునట్లు
ఒక్క క్షణమున విప్లవం బుద్భవించు.

కాలుడను భీకరాకృతి కల్పితంబు;
భావనాత్మక, మదిగాలి ప్రతిధ్వనుమ్ము;
పిట్టల నదల్ప జేలలో బెట్టినట్టి
గడ్డిబొమ్మకు మనుజులు కలగనేల?

కాలమనునూత కొకరూపు కట్టిపెట్టె
వైదికకవీశు; డది యెంతొ వండయుర్వ్య;
మరి పురాణయుగంబున మిల్లడించి
సర్వభీకరు డయ్యె ప్రసన్నముఖుడు."

అని విని వెంట్రుక యిట్లనె:
"విన నయ్యెను వెఱ్ఱిమొఱ్ఱి వేదాంతంబుల్;
మనుజులకు నిటు వచించిన
మనమున విప్లవము రేకె మానునె చెప్పుమా.

స్వర్గనరకంబు లోకుల కట బాధపడిన
దానధర్మము సేయు నుత్సాహ ముడుగు ;
బ్రజలలో బాపభీతి యభావమైన
న్యాయసత్యంబులకు నాశ్రయంబు తొలగు.

అదిగొ బూచి నిద్రింపరో యన్న యనుచు
జనని చిచ్చికొట్టిన బిడ్డ కనుమొగుడ్చు ;
ఊగ దెలిసి పెద్ద పెరుగ వా డదరిపడునె ?
చంటిపాపల వెరపులు శాశ్వతములె ?

ప్రజల భయపెట్టి కపటతంత్రములచేత
బసుల దోలెడుపగిది నిర్బంధధర్మ
దాస్యమున ద్రోయుకంటె సత్యంబు దెలిపి
స్వేచ్ఛతో ధర్మమొనరింపజేయ మేలు.''

నాపలుకులు విని వెంట్రుక
రాపాడ కనిష్టమైన రాజీపడిమెన్ ;
''ఈ పెడదారుల నోరులకు
నీ పుణ్యము, తెలుపబోకు నిష్ఠుర మొదవున్.''

అని వచించెడునంతలో సతివ వచ్చి
"అరరె! యిదియేమి యింకను బురుసుబెట్టి
గడ్డమును రుద్దుచున్నారు గంటయైన;
డెల్లగాగిన వేన్నీళ్లు చల్లపడిరె.

గొరుగుకొనవలయు విషయము
మరచితి; రన్నల్లె మీకు మతిభ్రమియించుచున్ ;
విరమించి పగటికలలను
గొరుగుకొనుండయ్యామీకు గోటినమస్సుల్."

బరబర జంకక గొంకక
పరివాపనముం బొనర్చి పదపద మంటిం ;
చిరునవ్వు నవ్వి యింతటి
త్వరయా యని యెత్తిపొడిచె దరుణియు నన్నున్.

కవి-రవి

కను లటు లెత్తి నే గిటికికమ్ముల సందుల జూడ, దూర్పుకొం
డను నవమోహనాంబుద పటంబులపై లిఖియించికొన్న నూ
తనజలవర్ణ చిత్రముల దర్శనశాల నమర్చి, చూడరం
డనుచు రసజ్ఞులం బిలుచు నర్హుడు రమ్యపికార్భటీ మిషన్.

కరుణాపాత్రుడ వీవు భాస్కరుడ, యొక్కండుం ద్వదీయార్ద్రక
ర్బుర వర్ణాంకిత చిత్రశిల్పముల సొంపుల్ నిల్చి వీక్షింప; డం
బరమార్గంబున గ్రుంకు మెట్టపయికిన్ నూర్పించు నీశాల; న
గ్గిరి నేయక్షుడో యేవరూధినియొ కాంక్షించుం గళాస్పృష్టులన్.

అనుదినముం బ్రదోషసమయంబున బ్రొద్దున వేయిచేతులం
బనిగొని వర్ణవర్తికలు వ్యస్తముగా క్షణభిన్నరూప క
ల్పనల నలౌకికాకృతుల బంకజమిత్ర, యయాచితంబుగం
బొనరిచి నీ యపూర్వకళపోడిమి జుల్లనసేయ పాడియే ?

అడుగకమున్నె లభ్యమగునద్ది యమూల్యమె యయ్యు దానినిం
బొడగనినన్ నిరాదరము పుట్టక తప్పదు; చిత్రశాల పె
న్జడిగొనునాళ్ల మూయుదువు; గనంబడు నర్కుర, లేనినాడు; ని
మ్మడియగు బ్రేమయున్ విరహమధ్యమ యేని స్వభావసిద్ధమై.

అని వచియింప నేను, రుచిరారుణమూర్తి పసిండి క్రాగుమూ
సను బురణింప బేశల లసన్మృదుహాసముతోడ బల్కె నో
మనుజుఁడ, స్వార్థతత్పరుల మానస మెప్పుడు లాభకాంక్షతో
బెనగొను; త్యాగజీవనము విస్మృతమయ్యె ధరాతలంబునన్.

మనుజున కింత గర్వ! మొక మర్త్యుఁడ వీవు; అనంతసృష్టి నీ
మనుగడ నీవు నెంత? అణుమాత్రము బోల; సమేయతారకా
గణాభరితాంబరంబున కఖండ జగత్తున కేను చక్రవ
ర్తిని; గ్రహముల్ నిరంతర పరిభ్రమణంబున నన్ను గొల్చెడున్.

నేను లేకున్న భువన మంధీకృతంబు ;
చేతన ప్రపంచమునకు జేటుమూఁడు;
చంద్రగ్రహాది గ్రహంబులు సరణిఁదప్పు;
ఇరుసువిరిగిన బండినా నొరగు జగతి.

ఈయనంతసృష్టికి నూంద మొసగజేయ
వ్రాయుచున్నాఁడ నా లేఖ్యపటము లెపుడు ;
కౌతుకముగూర్చు నిష్కామకర్మ నాది ;
అట్టి నాకు నీ కనికర మవసరంబె?

చీకటిరేయి గొండపయి జేరి యొకండ వగణ్యతారకా
నీకము వ్రేలు శాంతమగు నింగిని జూడుము, నిన్ను జూచుకొ
న్నాకవి, నీయణుత్వ మటు నూనుకు దట్టు ; ననంతెరంబు గ
ర్వాకులచిత్తవృత్తి కిసుమంతయు గారణ ముండ దెన్నడున్.

నీటిపురుగులు చేపలు నిఖిలజలచ
రంబులును చెట్టుచేమలు ప్రబలఖేచ
రములు మృగములు సృష్టిలో ప్రాణవడిన
పిదప మనుజుండు పొడసూపె బృథ్వియందు.

జలజహితుండు ఈగతి ప్రసంగవశంబున బల్కి గోపసం
జ్వలనము రేగి మానవయశంబె తృణీకృతమైనయట్లు లో
దలచి యిటంటి : నీకు నిది ధర్మమె ఓరా నరజాతియున్నతిన్
మలినపడంగ దూరెదవు ; మానవు డాద్యుడు గాడె జీవులన్ ?

తిరుపతికొండ నెక్కి పురిదిక్కున జూచిన గ్రింది గుళ్లు గో
పురములు బొమ్మరిండ్లటు లఘుత్వసమాకృతి గాంచు; మింటిపై
నిరతము సంచరించుటను నీ కగపట్టు హిమాలయంబిలం
బరిచిన మల్లుదుప్పటముభంగి; మనుష్యుల మాట చెప్పనా !

సత్యమా; గ్రహనక్షత్రచక్రమునకు
అక్షదండంబ వౌట యోయరుణకిరణ ;
అయనమునఁ గాలిచెడంత యుగ్మగోళ
మతుల గన్పింతు వీవు మానుషులకును.

కేతుగ్రస్తుఁడ వౌదువు :
పాతరలాడెదవు మింట బరతంత్రుఁడవై ;
సీతున కుజకుం జిక్కెదు ;
యాతాయాతశ్రమార్తి నడలెద వెపుడున్.

గురిగింజసామెతన్యేను
నరసృష్టినిగూర్చి నీవు నాకు వచింపన్ ;
సరి! శిల్పి వగుటకంటెను
చరితాధ్యాపకుఁడ వౌట చక్కగ నుండున్.

మనసున కజీర్తి హెచ్చిన దినమునందు
వెఱ్ఱికలల చిత్రంబుల వేయు దార !
నీకును రవీంద్రసత్కవి నేర్పినాఁడొ ?
లేక నేర్చెనో నీ చిత్రలేఖనంబు ?

నా పలుకులు విని సూర్యుడు
కోపము రాసిక లోన గొందలపడకే,
పాపము! కుఱ్ఱడు నజ్ఞుడు
తాపమునకు దగడటన్న తలపు దొలంకన్.

ముసిముసినవ్వు దొంతరలు మోమున, గన్నుల నెల్లిదంబునుం
గసిమసగంగ నాపయి నొకానొక హేయపు జూపువైచి, మా
నిసుల సమస్తతత్త్వమును నీవలనం గనుగొంటి నోయి, వె
క్కసమును బ్రీతి మెప్పు నుడికారము నిందయు నూరు,గాలికిన్.

తృణమునకుమున్ను నా శిల్పకౌశలంబు
పొగడి మెచ్చితి వింతలో దెగడు టేల?
మూఢభక్తులు సత్యంబు ముట్టలేరు
మనసు ఊసరవిల్లి మీ మానవులకు.

నన్ను వేపించదలచెనో, కన్నుగిట్టి
వేడ్కజూడంగ వలచెనో వెఱ్ఱితరణి
కొరవికట్టెను ఎదలోన గులికినట్లు
హాస్యసేయంగ బోయినయట్లు పలికె.

కట్టకడసృష్టి నరుఁ డన్న గనలనేల?
యింక నొక సత్యసూక్తిని ఎఱుగుమోయి;
వేనవేలేండ్ల క్రిందట విపినచరము
లైన కోతుల సంతతి యనని జనము.

శీతవాతోష్ణములు మార్పు చెందు కతన
బ్రకృతి సర్వంబు కాలానుబద్ధసరణి
మనము కనరానియటు రూపుమారుచుండు;
అట్టి పరిణామఫలమె నీయట్టి నరుడు.

తలుపుగుబ్బను మోచేయి తట్టుకొనగ
గనులు పచ్చగ బోయెడి కరణి దోప
పిడు గడిచినట్టు లీ మాట వినిసయంత
గొంతసేపు నిశ్చేష్టత గూరుచుంటి.

మఱి యొకయింత తెప్పిరిలి మాంద్యమువాయ, నెడంద యగ్నిప
ర్వతశిఖరంబునా బొగలువారుచు మంటలు గ్రక్క, సూర్యుడుఁ
వెత యిసుమంతలేక ననువింతగ జూచి హసింప, పెట్రోల్
స్రుతిశిఖపైన జారినటు రోషము తాపము మల్లడింపగఁ.

ఇను డనియును ఘనుడనియును
దినమణి యని సర్వసాక్షి దేవుండని నా
మనమున దలపక మూనవ
ఘనతఁ నిలబెట్ట బలుకగడఁగితి నిటులన్.

గౌరవ మిచ్చి పృచ్ఛకోనగావలెగాని యటెంత మీకు మా
వారు ఋణస్థులైన నోపపాటి క్రియంబును జూప కిట్టి స్వ
త్కారము లాడి మాయశము గాఙ్గొనఁజేయుటె? తిన్నయింటి కం
గారముగోల్పు నీచుడవు; గాముల రేడెటు లైతిరో వింతయా.

నీకుశలంబు పెంపొందవ నిత్యము సంజ త్రివర్ణపూరుషుల్
ప్రాకటభక్తి మ్రొక్కెదరు; భవ్యుడ వంచును విష్ణువంచు స
త్యాకృతి వంచు వేదఋషు లంచితరీతి నుతించుటెల్ల ని
న్నాకమలాప్త! దాని కివి యానె కృతజ్ఞతచూపు మార్గముల్?

బురదంబడ్డ చిరత్నరత్నమునకుం బోబోదు మూల్యంబు; ని
ష్ఠురణాన్నృత్తి సమస్తమానవమహాసంఘంబు దూషించినం
దరుగంబోదు తదీయగౌరవము; నీదాష్ట్యంబు లోకంబునన్
స్థిరమౌకంటె మరేమి లాభములు సిద్ధించున్ మృషావాక్సిధీ?

నిన్నును నన్నును లోకము
లన్నియు సృజియించినట్టి యంబుజనాభుం
డిన్నరరూపము నొందిన
సన్నరమె నీ కెరుకపడని సంగతి దోచున్.

ధర్మ మడుగంటి దుర్నీతి దౌష్ట్య మొకట
గలసి లోకంబు పాపపంకిలము గాగ
ధర్మసంస్థాపనార్థంబు దైవశక్తి
మానవాకృతి గైకొను మాట వినవె ?

తన రూపమునకు ప్రతికృతి
యన మనుజుని సృష్టిచేసె నాదిమదేవుం
డని యెంతు; ప్రాణికోటుల
మనుజుడు మేధోవిశేషమాన్యుడు గాడే ?

బుద్ధుడును క్రీస్తు మహమదు మొదలుగాగ
నెంద రాచార్యులో జన్మమంది రిలను
అట్టి మహనీయు లందరు నధమమైన
కోతిసంతతి యని చెప్ప గొంకు లేదె ?

మునుపటినుండి మానవసమూహము గాంచిన యున్నతస్థితుల్
పొనరిచినట్టి కార్యము లపూర్వమనోబలసిద్ధులుం, జిరం
తనమగు దేశనాగరికతల్ బహుశాస్త్రసమార్జనంబు జె
ప్పిన బదియేండ్లు పట్టు; బృథివిం గల దంతయు జెప్ప సాధ్యమే!

వీనికి మూలకారకులు విశ్రుతబుద్ధివివేకపూర్ణవి
ద్యానిలయుల్ సమర్థులు నుదారగుణాఢ్యులు పూజ్యులైన మా
మానవులేగదా, తెలివిమాలి వచించితి వింతసేపు నో
భానుడ, చాలుచాలు, నిక బల్కకు మేల వృథాప్రయాసముల్!

అన విని భాస్కరుండు మదియందు గలంగక నిండుకుండనా
దొనకక మెత్తిపోటులకు దుందుడు కొందక కన్నబిడ్డ వా
కొను పలుకుల్ సహించు జనకుండటు మన్ననచేసి పల్కె నో
మనుజకుమార, సంక్షుభితమానస మారయ లేదు సత్యమున్.

అన, సూర్యుని శాంతంబున
కును నా మిడిమిట్టి పాటుకును లోసిగ్గుం
గాని వెరగుచెంది శాంతిలి
వినయము యత్నమున గాంచి వింటిని దుదకున్.

తాతకు దగ్గులు నేర్పెడు
రీతిగ భూలోకచరిత ప్రేలితివర రే !
మీతాతాతండ్రుల క
జ్ఞాతము తా విషయముల ప్రసక్తియొనర్తున్.

ధరణి ముప్పదివేల వత్సరములపుడు
వదలె మనుజు డాటవికజీవనము మొదల;
నాటినుండియు నేటికి నాగరికత
లెన్ని, రాజ్యంబు లెన్ని మోసెత్తి సమసె !

అదియు యొక గొప్పగా జెప్పనేల నీవు
బిందు వంతౌను విశ్వజీవితపయోధి ;
వృత్తమును నాదుపుట్టుపూర్వోత్తరముల
వయసు విన్న నీ వాశ్చర్యపడుదు వేమొ.

కూపస్థంబగు మండుకంబునకు దిక్కూలంకషాంభోధి వే
లాపర్యంత జలావకాశమును దెల్పన్ దుర్లభం బౌను ; న
ట్లాపద్మప్రభవాండసంచరణనిత్యానిత్యయాదృచ్ఛిక
వ్యాపారంబు లెఱుంగనీకు దరమే పల్కారు బోధించినన్ !

అరయన్ నీకు స్వదేశ, మంత బరదేశానీక, మాపైని సా
గరవేలావలయీకృతోర్విని గనంగావచ్చు ; నాదృష్టి దు
స్తరవేధోండకటాహమంతటను సంసర్పించు ; నట్లాట ని
ద్దరకున్ దృష్టుల జీవితంబుల విభేదంబుల్ నిరంతంబులౌ.

నావయ సెంతో తెలియునె ?
నా విని, తల యడ్డమూప, నవ్వెను రవియున్ ;
మీ వయసు దెల్పి యవ్వల
జీవితముంగూడ నాకు జెప్పుడ యనినన్.

చెప్ప దేలికయయ్యు నీచిత్రగాథ
విన్నవారలు నమ్ముట యన్న వింత ;
కాని, సర్వంబు జరిగిన కథయె దప్ప
అవగింజంత యత్యుక్తియైన లేదు.

ఎపుడు పుట్టితినోగాని యెఱుగజాల
మూడువందలకోటుల యేడులపుడు
ఉగ దెలిసె నన్న జ్ఞాపక మున్న ; దింక
బ్రతుకవచ్చు ద్రిశతకోటివత్సరములు.

మున్ను నీ వంత పొగడిన భూతధాత్రి
పుట్టినాకన్నులెదుటనే పూర్వమందు ;
ఎవతెయో యను సందేహ మేల నీకు ?
కండలో గండ నా నయగారిపుత్రి.

సుడిగాలి యొక్క పెట్టున
వడినన్నొక యన్యలోకవాసుల నడుమం
బడ ద్రువ్వినట్టులయి నా
యొడలెల్లను గంపమొంది యూర్చుచునుంటిన్.

తెరగన్నులు తెరనోరును
విరవిర తడియారు నాల్క వెరగుమనంబై,
వెరపుగొని పూర్వధైర్యము
తరుగన్ వినయంబులోన దండడిగొనగన్.

జలజాతాప్తుని భక్తినమ్రమగు వీక్షామాల సేవించి యం
జలిబద్ధుండనుగా వచించితిని: ఓస్వామీ, జగత్సాక్షీ, చం
చలచిత్తంబున బ్రేలుచుండిన ననున్ సంభ్రాంతు మన్నించి నా
కలుషంబున్ హరియింపుమంచు గరుణంగాంక్షించి ప్రార్థించితిన్.

అజ్ఞానతిమిరనష్ట
ప్రజ్ఞుడనై యల దివాంధభావంబున మీ
విజ్ఞానరోచిరుదయ ము
వజ్ఞత నరికట్టి హాస్యపాత్రుడ నైతిన్.

అని నే నీవిధి విన్నవింప గరుణాహాసంబు నెమ్మోమునం
దొనరన్,నీవెప్పుడైన నామతము పొందుం బాడియుంగందు వం
చనుకొందుం, దడవేల, నాచరిత నెయ్యంబార వర్ణించెదన్
వినవోయీ, యని చెప్పసాగె హృదయావిఖ్యాతచిత్రంబుగన్

జనకజనయిత్రి భావముల్ సమత గలసి
యర్ధనారీశ్వరం బైన యాదిశక్తి
ప్రకృతి పురుషసమ్మేళన భవ్యమూర్తి
విశ్వజనని వర్ధిల్లు దుర్వీక్ష్యకాంతి.

ఆమహామాత యగ్నిగోళాండములను
పెట్టె, నం దొక్క టొకటియు బ్రిదిలి భాను
బింబములు పుట్టి యాకాశవీధి కెగసె :
అనుజు లందరలో నేన యల్పతనుడ.

అన్నల నొక్కఁడొక్కఁడు మహాద్భుతశక్తి సమున్నతాత్ముఁడై
మిన్నున సర్వసంపదల మీఱుచు రాజ్యము లేల, నీవు ఈ
తెన్నున బొల్లుగింజవయి దేనికి నక్కఁకయుండ గాంచి నా
కన్నులు కాయగాచి గొడుకాయని తల్లి సడించు మాటికిన్.

అది యటులుండ, నాయొడలియందు వికారపు నల్లమచ్చలుం
బొదలిన జూచి "యమ్మకడుపుం జెడపుట్టినవాడవంచు" న
న్నదవదపెట్టి కాలొడిసి యంతన గిర్రని త్రిప్పిత్రిప్పియుం
జదలున బైకిబో విసరె జండసమీరము రేగి చుట్టగన్.

ఆదుర్వారమహోగ్రదిక్ప్రళయవాతాలోల కాదంబినీ
ప్రాదుర్భూత తమఃపరంపర దిశాభాగంబులంగప్పె; ను
ల్కాదండంబులు బాణవేగమున రాలంజొచ్చె; నక్షత్ర ధూ
ళీ దిగ్భ్రాంతి చెలంగె; నింగి రొదగొల్పెం గ్రిందుమీదై నటుల్.

మననాతీత మనోజవంబున నభోమార్గంబునం బోవుచో
మును నం దాకిన తారకల్ పగిలి దుమ్ముం ధూళిగా రేగి నా
వెనువెంటం బరతెంచ, జాడవడియెన్ విన్వీధి స్వర్గంగ మ
త్తనుసంతాపము వాప శీతజలపాతంబై సమీపించెనాన్.

అప్పటి నామనోనుభవ మద్భుత మేమని చెప్పవచ్చు! నే
నుప్పర మేగునప్పుడు నుదూత్కార మొయ్యన గ్రిందజారున
ట్లొప్పెను; బోవబోవ బయి నోరల గ్రింద నమేయగోళముల్
గప్పిన యంతరాళము వికస్వరమై కనువిందొనర్చెడున్.

వారణము వారిమగ్న కుంభస్థలంబు
నెత్త, వలయంబు క్రమవృద్ధి నొత్తినటుల
పైకి జనుచుండ, మిన్నులు వడ్డచోటి
పరిధి, వామనరూపంబుపగిది నెదిగె.

పుష్పలావర్తకంబులు పొదలినట్లు
తారకాధూళి మొత్తమై తనర, నందు
సుడితుపానులు లోలోన సుడిసి రేగి
ప్రథిత నటరాజ తాండవ భ్రాంతి గొలుపు.

తేలెడు తెట్టెలా పగడదీవు లనన్ మెలమెల్ల దారకా
జాలము లేడకో చనెడు జాడ గనంబడు; దోకచుక్కలు
ద్వేలరయంబునన్ గగనవీథి గ్రమించి నటన్మయూరపిం
ఛాలము పుచ్ఛవిభ్రమము లన్నిదెసల్ ప్రసరింపజేసెడిన్.

తెలుపు పసుపును నెఱుపు లేమొలక నీలి
రంగులం బొల్చు తారలు నింగి వ్రేల,
మాపు, బహువర్ణ విద్యుత్ప్రదీపికలను
అందగిలు పెండ్లిపందిరి యనగ దోచు.

ప్రళయవాత నిరంతరావర్తమందు
దోకచుక్క దగుల్కొని తొలగలేక
తిరిగె నన దారకారాశి తిరుగుచుండె
నుల్కలం గురిపించుచు నుప్పరమున.

పంక నిర్మగ్నమయి లేవ వలనుపడక
ధూమ్ర బృహదశ్వ మొక్కటి దోచె మింట;
దాని దప్పింప క్షణమైన దడవులేక
యతుల జవమున బైపైకి నరుగుచుంటి.

నిలువక కొంతకాల మటు నే బయి కేగుచు నుంటిగాని యు
జ్జ్వలదుడుఖండమండలనిబంధమునం బడి చిక్కుకొంటి; ఆ
స్థలము పరిక్రమింప బలదర్పము చాలమి గొంతకాల మా
కులపడి దారిచేయుటకు గుమ్మరిసారెగతిన్ భ్రమించితిన్.

పరిసరధూళి మేఘములు పాయలుగా బరికీర్ణమౌచు లో
బిలిబిషి మత్తనుభ్రమణ వృత్తమునం బడి భీషణాగ్నికిం
గరగి మదీయదేహమును గ్రచ్చుకొనంగ, దదాది రాశి దు
ర్భరమయి యున్నలట్లు బలవంతుడనై యభివృద్ధి నొందితిన్.

ఇట్టు లుండగ నాకన్న నెన్నిరెట్లొ
ఘనతరం బగు తార నాకడకు రాగ
మించు భయమున మేను కుంచించి యొదిగి
గతుకులో బడ్డ బండినా గదలిపోతి.

బోదబోదగా లోదలోదగా
కదలెడు నా దేహమందు గణితలు పుట్టెన్ ;
ముదిరి యవి పెద్దవాయెను ;
కుదుటను మెయి తూకువాసి గునుకుచు నుంటిన్.

భ్రమణ విస్తారవేగ దుర్వ్యాగహతికి
గణిత లెల్ల వృంతచ్యుతి గాంచి చెదరి
బహుళదూరంబునం బడి భ్రమయుచుండె ;
అక్షమును జక్రమటు నన్ను నాశ్రయించి.

అందునొక్కటి యీపృథ్వి యా కుమార ;
కాని, దానికి నొక పెద్ద కణిత పుట్టె ;
అదియు గాలక్రమంబున ముదిరి, వీడి,
సోమబింబంబునా భువిచుట్టు దిరుగు.

ఇవి యెల్లన్ వచియింప గొన్ని నిమిషాలే యైన, నెన్నెన్నొ కో
ట్లవు వర్షంబులు చెల్లె దద్విషయముల్ సాతంబుగా సృష్టికాన్;
కవి, నీభావవిహారఖేలనము విఖ్యాతంబుగా సాగ గ్రొ
త్తవి విశ్వాద్భుతదృశ్యమార్గములు మోదస్ఫూర్తిసూచించితిన్.

మాటాడ దలచియును నా
నోటను దడి లేక యడ్డునుడివిన నేమో
లోటగు ననుకొని వెరగుం
పాటున రవిజీవితంబు బాయక వింటిన్.

విని యిటు లంటి: నో ప్రభువ, విస్మయచిత్తుడ నైతి మీచరి
త్రను విని; విశ్వదర్శనము తన్మయతం గలిగించి నామనం
బున నవవిజ్ఞతాంకురము మోసిడజేసెను ; మూఢభక్తివ
ర్తిని త్రుటిమాత్ర సత్యపరిధిన్ నిలబెట్టితి వయ్య భాస్కరా.

ఐనను సంశయములు నా
మానసమున నంకురించె ; మనవి యొనర్తుఁ ;
భానుం డొకడే యని యా
మానితుడుఁ మీరె యని భ్రమం గొనియుంటిఁ.

మీమాటలు విన్నంతట
వ్యామోహము కొంత దొలగె, నైననుగానీ
వ్యోమము గాలించిన ది
క్సీమల బరసూర్యు డెవడు చిక్కడు దృష్టిఁ.

మీదు సందేహమున గొంత నిజము గలదు ;
ఈ ప్రపంచమునకు నేన యినుడ నౌదు ;
తక్కు భాస్కరు లూహింప దరముగాని
దూరమున నుంట జుక్కలై తోచుచుంద్రు.

వారిచుట్టును గ్రహములు భ్రమయుచున్నె ?
వారలకు నిట్టి ధరణులు ప్రజలు గలరె ?
అంద రర్కుల గుత్తిలో నణచుకొన్న
విశ్వకర్తర మది యెంతవిస్తృతంబొ !

చాల సూర్య లోకాకృతై సంచరింత్రు ;
కొందరను జుట్టి గ్రహము లందందు దిరుగు ;
ఉష్ణ మనుకూలసిద్ధమై యొప్పుకతన
ప్రస్తుతము ధాత్రి గానసాగు ప్రాణిసృష్టి.

వసుధ నంతట నెందరు ప్రజలు గలరొ
అన్ని తారక లొప్పారు నాకసమున ;
ప్రాత తారలు చల్లారి భస్మమైన
క్రొత్త తారలు పుట్టు నేకోణమందొ.

విశ్వవైశాల్య మింతని విశదపరుప
వలనుపడబోదు నావంటివానికైన ;
నిఖిల సౌరకుటుంబముల్ నియతి లేక
చెదర జల్లిన విధమున గుదిరియుండు.

అరయ. నిరువదిలక్షల యంతరీప
విశ్వములు గ్రాలు బ్రహ్మాండ విపులకుక్షి ;
నందు నొక దీవి నారాజ్యమౌ గుమార,
యితర దీవుల కిట్టులే యినులు గలరు.

*మనకు దగ్గరగా నున్న యినుని రశ్మి
ధరణి జేరంగ నైదేండ్లు జరుగవలయు;
దూరతములైన సూర్యుల దొరగు కాంతి
ప్రాకు బదునాల్గుకోట్ల వర్షముల నిలకు.

ఎనిమిది నిమిషంబులలో
ననయము మత్కాంతి భూమి కరుగుచునుండుఁ;
గనుగొనుము పోల్చి యెంతటి
ఘనవిస్తృతి గలదో విశ్వకర్పరమునకుఁ.

ధరణికన్న నే దశలక్షల తరము లెచ్చు;
మరియు నాకంటె దశలక్షతరము లెచ్చు
గలుగు నెన్నెన్నొ తారలు గలవు చదల;
అన గొనయు లేని యీసృష్టి కంతు లేదు.

ఇది యెట్లు సంభవించును?
మొదలుం దుది లేని దొకటి మొనయునె? శంకా
స్పదమగు మీమాటలు; న
య్యది యెటు లూహింపవచ్చు నన, రవి యనియెఁ.

* కాంతి ఒక సెకండునకు ౧౮౬౦౦౦ మైళ్లదూరము ప్రసరించును.

దారల్ పుట్టును, చచ్చి భస్మమగు ; దద్భస్మంబె వేరొక్క యా
కారంబుం గొని నూత్నజీవనముతో గంపించు ; గల్లోలినీ
పూరం బింకియు బాష్పమై జలదమై పూరించు వర్షంబు ; నీ
దారిన్ విశ్వ మనంతరజ్జువటు నిత్యంబై భ్రమించుంగదా.

స్థితియు రూపంబు మారును జేటు లేదు
అసలు వస్తువునకు నెప్పు డరయుమోయి ;
మంటిగోడ వాన గరంగి మన్నుగాగ
అదియె పరగృహనిర్మాణ మందు నొదవు.

సృష్టి లేని క్షణంబు నూహింపలేము ;
విలయ ముండని త్రుటిని భావింపలేము ;
ప్రతినిమేషము భిన్నాంబుపూర మగుచు
బారు జీవనది యగు విశ్వంబు సఖుడ.

భానుకుటుంబములకు నా
భానుల కటు తప్పకుండ బ్రళయము గల్గున్ ;
గాని, యిటు విశ్వమంతకు
నేనాడును లేదు విలయ ; మిది సత్యంబౌ.

అన విని గర్వలేశము హృదంతరమందు జరింప, లోన నే
ననుకొనుచుంటి : సూర్యుని నియంతృత రాజ్యము విశ్వవీథిలో
అణురజమంత యౌ ననుచు; నంత వసుంధర జ్ఞప్తిరాగ సి
గ్గున దల వంచి నాతలపు గూఢముగా సవరించి పల్కితిన్.

ఇంతటి సత్యప్రియులను
ఇంతటి నిర్గర్వమతుల నెందును గన, మీ
స్వాంతంబున గాంతాళము
చింతాకంతయును లేక చెప్పితి రిటులన్.

నాకన్నన్ మహనీయులైన రవు లున్నా రన్న మీమాటకున్,
నాకుం జోద్యము గల్గె; నస్యరవి యౌన్నత్యంబు నిష్కైతవ
ప్రాకామ్యంబున వర్ణనల్ సలుపు స్వార్థత్యాగసంపత్తి మీ
ధీకారుణ్యము గౌరవంబు దెలుపుం దెల్లంబుగన్ భాస్కరా.

పలుమరు నీరజాతహితు బ్రస్తుతియించి, యనంతరంబు మీ
వలన ననంతవిశ్వపరిపాలనగుప్తసమస్త ధర్మముల్
వెలితి దొలంగ వింటి బహువిజ్ఞత చేకుర; నైనగాని మా
యిల మిము వీడి యవ్వల నెటెట్టుల నుండెనో చెప్ప వేడెదన్.

తమకు ముద్దుల కూతురు ధరణిదేవి
చిన్నదయ్యును వయసులో జిన్నదయ్యె
ప్రాణికోటుల భరియించు భవ్యవృత్తి
మహితయౌచు జెలంగు పుణ్యమాతృభూమి.

అని నే విన్నప మాచరింప విని నెయ్యంబార సూర్యుండు నీ
ఘనవిజ్ఞాన తృషాపనోదముగ వక్కాణింతు భూదేవి గాం
చిన మార్పుల్ పరిణామసంచరణ నిశ్రేణీవిశేషంబులన్
వినవోయీ కవితాతపస్వి, యని గావించెం గథారంభమున్.

ధరణి యిన్నూరుకోట్ల వత్సరములవుడు
గండరించెను నామేనినుండి వీడి ;
నెత్తురుం గండ లొకపాట నెలవుకొనిరి
దంశ్రీ యశోజ్జ్వలత్వంబు తనయయందు.

విధివశంబున దనువులు వేరుపడియు
ప్రేమసూత్రాలు తెగవు మాతృదయములను ;
మచ్ఛరీరభరాకృష్యమాణ యగుచు
అవని నాచుట్టు దిరుగు జక్రానువృత్తి.

ఈవిధి పెక్కువత్సరము లేగిన పైకొను నగ్నికీలలుం
దీవరమైన క్రొంబొగలు దిక్కుల దాపము రేపు వేండ్రముం
జావ, గ్రమక్రమంబుగ బ్రశాంతత నొంది, తటాక మెండ బై
పై వడబారి కర్దమము పక్కలుగట్టెడుపోల్కి జూపడెఁ.

లోలోనం బరితప్తమై ద్రవము కల్లోలించి యుత్క్షిప్తమై
రాలం, గన్నుల పండువై తనరె ధారాయంత్రనాళోద్గిర
త్తాలోత్తాల జలప్రకాండ మన; దద్ధారారసంబుల్ పయిఁ
జాలుల్వారి వటించి గట్టిపడి రాచట్టుల్గ మున్నేర్పడెన్.

దినదినము గల్గు భూకంపతీవ్రతలకు
పైని బెరడులు పెటిలి లోపలకు గ్రుంగి
కాకకు గరంగి క్రమ్మర గల్లుగట్టె;
అట్టి కల్లులె గిరులకు నడుగుబండు.

తొలుసృష్టి బండ లెట్లగు?
జలమని కొందరు వచింత్రు; సత్యం బేదో
పలుకుమ యని నే వేడిన
జలజాతాప్తుండు సంతసంబున నుడివెఁ.

అతిగ దీండ్రించు వేడిమి నవని కాగ
నీర మచ్చోట నెట్టుల నిలువ నేర్చు?
బాష్పరూపంబుగా నభోభాగమందు
నంతరము లేక యెల్లెడ నాక్రమించు.

జరిగె బెక్కేడు ; లుష్ణాతిశయము కొంత
తొలగె ; నావిరి తడివారి తొలకరింప
అంతరాగ్నికి దప్తమౌ నవని బడిన
యంబుబిందులు చుయ్యని యావిరయ్యె.

గుంట మిట్టలు గండులు గుట్టలునుగ
ధరణి యెల్లను విషమమై పరగుచుండె ;
అగ్నిపర్వత శిఖరంబు లచ్చటచట
గడుపులో మంటలను వెళ్లగ్రక్కుచుండె.

కరగిన శిలాద్రవంబు ఉప్పరము జిమ్మ
లోన గొన్ని తలంబులు లోత్తలగుచు
పైన గట్టిన రాచట్టు పగిలి క్రుంగి
వెడలుపైన పల్లంబులు గడలుకొనియె.

నిన్న జూచిన తలములు నేడు చూడ
కనుగొనగరానియటుల మార్పుగాంచియుండు ;
క్షణముక్షణమునను భిన్నవికారములను
జెందుచుండెను ధాత్రి విచిత్రగతుల.

మొయిలుగట్టెను ; వానలు మొదలువెట్టె
ధరణిపయి దాటిమూనెత్తుదాక నెరసి
ఆవిరింబోగ గాలి కుయ్యాలలూగి
మత్త్రాంశుప్రసారంబు మరుగువెట్టె.

అంతట నాదిమప్రకృతి యాకులభావైకఖేలనంబు దు
ర్దాంతముగా జెలంగె ; జలదపఙ్క్తియుం గన వానపట్టె ; ది
గ్దంతుల కుంభముల్ పగులదన్నెడునట్టుల వజ్రపాతముల్
ఇంతకు నంతకుం బ్రబలె; హెచ్చె సమీరనిహారదర్పముల్.

వాననీటను బల్లాలు పర్రలెల్ల
నిండి వారిధులయ్యె ; ఆనీటియందు
అవని గల యుష్ణధాతులోహములు గలసి
యొక యపూర్వరసాయనయోగ మొదవె.

శ్యామలోహిత కిరణసంస్పర్శనముల
జలధియోరల తోరపుష్పంబు పూచె;
మంచునీటను అప్పుడే మాగి కరగి
చిగురునునుగుల సొంపు యొంపు సృష్టియయ్యె.

అందముల సమప్రమాణములైన సూక్ష్మ
జీవు లెన్నెన్నొ ప్రభవించి చెదరిపోయె;
అలలపై దేలి యంచుల కరిగ గొన్ని
అడుగుభాగంబు మరికొన్ని యాశ్రయించె.

అని విని నే ప్రశ్నించితి
వనజాక్ష, యా స్రష్ట యాద్యుడెవడొ! జీవం
బెనయునది సూక్ష్మంబులయ్యును
జనియించునె యెంతొ హృద్యాంతరాయనక్రీ.

చేతనాచేతనవిచారసిద్ధి గన్న
సత్యవిదులకు దీన సంశయము లేదు;
కాని, మనుజుల కింక నాజ్ఞానరక్తి
కలుగ; దొక వేళ నికముందు గలుగవచ్చు.

అట్టులైనను దేవుని కాటవిడుపు
నిచ్చి పంపించవచ్చు నోయినుడ! సృష్టి
యాదిశక్తికృతం బని యంటి వపుడు;
ఇటు రసాయనశక్తి గుం దేల వచ్చె?

ఆదిశక్తి యన్నను దైవ మన్న నొకటె;
మాటభేదమె యసలులో మార్పు లేదు;
ప్రకృతిపురుషులు క్షీరనీరంబులటుల
కలసి, యవిభాజ్యలై యైక్య మొలసియుంద్రు.

ప్రకృతిపురుషు లన్నను రెండు వ్యక్తులటుల
వేరు గాదోయి యొకదాని భిన్నదశలె;
ఆదిశక్తి యటంటివి మున్నటిదాని;
అయిన, నిపు డేమి తలక్రిందు లరసి తీవు?

* కాలావకాశములు ము
న్నొలిగ భిన్నంబులయ్యు నుత్తమశాస్త్ర
జ్వాలాతప్తమయి కరగి
మేళకమయి యొక్కటౌచు మెలగవె నేడు?

* కాలావకాశములు – Time and Space.

దైవమన సృష్టిబాహ్యమై తనర దేవుడు ;
అణువునందును బ్రహ్మాండమందు నేక
సరణి నాశక్తి వ్యాపించి సర్వసృష్టి
హేతువయి నిత్యవిశ్వసంస్కృతిని నడపు.

అటు రసాయనక్రియలకు నడుగుబందు
అణువె యాటను లేదె యందాదిశక్తి ?
కార్యకారణబంధంబు గడవరాని
సృష్టిసూత్రంబు ; నిత్యమై చెలగునోయి.

తన రూపమునకు బ్రతికృతి
యన మనుజుని సృష్టిచేసె నాదిమదేవుం
డని పలికి తీవు ; మనుజుడు
తన రూపమె యంటగట్టె దైవంబునకున్.

పిల్లి యూహించు దేవుని బిల్లియటుల
నక్కకున్ దేవు డుండిన నక్కరూపె ;
అన్ని రూపంబు లెత్తెడి యాదిశక్తి
కొక్కరూపమె ప్రియమయియుండనేల ?

అని యిటు సూర్యు డాడిన దదర్థము చక్కఁగ బోధగాక నా
మనము కలంగి రేగి విసుమానము సంశయ ముప్పతిల్లె; తే
వుని విషయంబు లెందు మదిపోవవు, రావఁగ శాస్త్రమట్లు ని
త్యనవములై చిరంతనములై కననా నెవ రెన్ని చెప్పినన్.

పొద గదలు తీవ లాగిన,
మొదలిడ నీచర్చ యింక ముగియక సాగుం;
గదలెడు దరణియు, నూరక
వదరక శేషంబు వినుట భావ్య మటంచున్.

ప్రథమమున సూక్ష్మజీవులు ప్రబలె నంచు
నంటి రామీద నేమయ్యె నానతిందు;
చిత్రచిత్రంబుగా నొప్పు సృష్టిచరిత
వినవలతు నన్న సూర్యుండు వినిచె నంత.

జననంబు మాతృకార్యము
తనుభంగము సంతువృద్ధి తత్క్షణమందే
కొనసాగు సూక్ష్మజీవుల
కనయము; నిటు లక్కు లేదు లరిగినపిదపన్.

పరిసరంబుల భేదంబుబట్టి వాని
యందు ప్రత్యేకతలు కొన్ని వ్యక్తమయ్యె;
అంచు నున్నవి పచ్చని యణువు లయ్యె;
క్రింద నున్నవి వేరె యాకృతులు వడసె.

అంచుల బచ్చని యణువుల
సంచయములు చేరి బూజు జాలకముగ వ్యా
పించి చిరుపాచి పట్టిన
సంచున బడునీట విరివి సాగుచునుండెన్.

మిగత యణువులు కంటికి దగులునటుల
క్రిములుగా నూరారు రీతుల నెసగుచుండె;
జీవనస్పర్ధ సామాన్యచేష్ట యౌట
బలము గలయవి దుర్బలములను మెసవు.

కడలినీర మింకను ధాతుకలిత మయ్యె;
శీతవాతోష్ణపరిసరస్థితులు మారె?
అనువుపడని బహుప్రాణు లంతరించె;
అన్యజీవులు మార్పుల ననుసరించె.

నాచుతీవల గొమ్మలు ననలువెట్టి
వనధితరుజాతులై మున్ను పరిణమించె;
అడుగుబురదను సున్నంబు గడలుగొనుట
పగడతీగలు గుల్లజీవములు పుట్టె.

ఉదధియప్పుడు గాఢమై యుండుకతన
వర్షఋతువుల బెల్లుబ్బి పైకి బార
బ్రక్కపడియలు గుంటలు పర్రలందు
ప్రాణికోటులు నాచుతీవలును జేరె.

అంత గాలానుసరణి నిరస్థికములు
పలుతెరగులైన జలచరములు జనించె;
జల్లిచేపలు పీతలు సలిలవృశ్చి
కములు నత్తలు జలగలు గండరించె.

పడియలలోనదప్ప చెరపట్టుల వృక్షము లేవి లేవు; మీ
పుడమియు బచ్చవారక యపూర్వమరుస్థలమట్లు చూపడెం;
బొడవుగ దాటిపోవెలటు పుట్టియు మ్రాకులు, పూలు పండ్లు చొ
ప్పడవు; తరుప్రకాండముల బాచిమె యాకులుగా జిగిర్చెడున్.

జల మింకిన పడియలలో
నిలిచిన భూజములు కొన్ని నెలలు వడివడఁ
అలవాటుపరచుకొని య
వ్వల నిర్జలభూమి మొలచి వర్ధిలుచుండెఁ.

జలనిధి బుట్టె వెన్నెముకచట్టము గల్గిన చేప, లవ్వియే
యిల గల సర్వజంతువుల సృష్టికి మూలమటన్న, వింతగా
దలచి యిటంటి: నోతరణి, తథ్యమె? పూర్వ ను మానవావళుల్
కలిగిరి కోతిసంతతులుగా నని చెప్పిరి రిందు కేమనన్.

వినుమోయీ, సర్వంబును
వినుటకు మున్నెల యింత వేగిరపడగఁ ;
గనుగొందు వీవె చేపలు
వననిధి విడి బయలుప్రాకివచ్చినవిధముఁ.

పడియల నీర మింకి వడబారిన పంకము నందు గూరికొం
చడుగున నుండి గాలికయి యాదల లెత్తుచు బీల్చుచుంట నే
ర్పడె దను దేహమందు నిరుప్రక్కల నూపిరితిత్తు; లాపయిం
బొడమెను వాని సంతతుల బూర్వముకంటెను గొన్ని భేదముల్.

గాలిపీల్చుట పొడినేల గదలుచుంట
ఎండవేడికి దాళుట యోగ్యపడుట
నలవరుచుకొన్న నూత్నమత్స్యముల సంతు
బయట నీటను నడయాడ వలతు లయ్యె.

అక్కరను బట్టి రెక్కలయందు మార్పు
కలిగి లక్షల యేండ్లకు గాళ్లునాటె
జలచరత్వము నానాట సమసిపోవ
భూచరత్వము సమకూడి పొదలె నవియు.

ఇలపయి వింతవింతల మహీజమ్ము లుద్భవమయ్యె; బోదెలం
గలిగె బెరళ్లు; నాకు లొడికమ్ముగ గొమ్మల నిగ్గడించె; భూ
స్థలిని అరణ్యముల్ బలిసె; దామరతంపరగాక దోమ తీ
గలు పురుగుల్ చిటారసములు కాటుక-చీమలు పుట్టి వెల్వడెన్.

బయట నీట జరించెడు పాము తేలు
కప్ప త బేటిజాతులు కానిపించె;
నవియు గొన్నేండ్లకు నరణ్య మాశ్రయించె;
జలధిజీవులు మెట్టవాసంబు గాంచె.

తొండలు బల్లులు నలికిచు
తండంబులు ఉద్భవించి తరపులు పూరెన్;
మొండుకొనె కొండచిలువలు
కొండొక యుపురమ్ముగను గోచరమయ్యెన్.

దంతి కెనిమిది కాఁరల గొంతుత్రోవి
యంత నిడుపైన వాలంబు నటుకువెట్ట
నెట్టు లుండునో యట్టి యాకృతిని గద్ది
యాబృహజ్జంతు వెనసె జలాశయముల.

వాలము త్రిప్పికొట్టు బెనుపత్రల నీరము పైకి లేచి మే
ఘాలయు నంటి వర్షములు లచ్చట పాలును; కొక మూపె మున్
గాళిల నెక్కి యున్నటులు గందిరి జూచిన ట్టులుపేసు ప
త్రాలును నోటి కంపు, వనటా బన నాసురజంతు వేలడెన్.

కానసమునందు నాసురమ్ముగను మన్ క్రొటి గానిపించ లో
నూనిన కోపవహ్ని నని కుంభినిగ్ యున ఠాజి నొప్పుచున్
దానిబలంబు నాపఁగ దనోని, దాకొని రెండు పరస్పరంబు నే
త్రాసముల్ రయంబుగ నతుగ్రములన్ ఫుత్కార సల్పుచున్.

తోకతోకలగించి తునుపంగమెలివెట్టి
        యనోన్యబలశక్తులరయలాగు ;
లాగి పట్టునడల్చి వేగంబ పయినిక్కి
        యొండొండు గొంతుక లొడిసికొరుకు ;
కొరికి లోదనియక కుయివెట్టి గర్జించి
        పొట్టలో దలబెట్టి నెట్టిపొడుచు;
పొడిచి క్రిందకునొక్కి పొర్లింప నదిలేచి
        తోక గిర్రని త్రిప్పి తుక్కు రేపు;

రాతితిప్పల దొరగు నిర్ఝరములట్లు
కాయమున నెత్తు రూటలు గారుచుండ
అలసి సొలసి యం దొక్కటి యంతరించు ;
ఇంకొకటి తెప్పిరిలి వన మేలుచుండు.

గాలికి నెండకుం దరుచుగా జడివట్టిన నీటి ధాటికిన్
రాల గరంగు ధూళి కుధరంబుల బేరిన బంకమన్ను జం
బాలము గాగ నెల్లెడల బారి కుజవ్రజ మున్న పల్లపుల్
నేలలు నిండ నందు రమణీయసుమంబులు పూచె వల్లులన్.

ఎగురగల పాము లుడుతలు వృద్ధిచెందె ;
పలువిధములైన గబ్బిళములు జనించె ;
అవల నీకలు రెక్కలు సంకురించి
గగనచరపక్షిజాలము గానిపించె.

నిసువులకు జన్నుగుడిపెడు
పసరంబులు కరితురంగవర్గంబులు ముం
గిసలుఁ జింకలు సింగము
లెసగెను, వచియింప నలవియే యవి యెల్లఁ ?

విపినచరమర్కటంబులు వేనవేలు
తెగలుగా నయ్యె బరిసరస్థితుల బట్టి ;
ఆకృతుల లావుపొడుగుల నాచరణల
నలవడియె భేదగతులు కాలానుసరణి.

వానిలో వాలహీనములైన నాల్గు
జాతులు క్రమక్రమంబుగ జననమొందె ;
అందు నొక జాతి వానర మవయవముల
బోలికల మానవునకు దాపునకు వచ్చె.

ఆ నవీనవానరసంఘ మన్నికడల
కేగి తెగలుగ విడివడి వృద్ధినొంచె;
నందు నొక తెగసంతతి యనఁగ నేఁడు
సంచరించెడు మానవజాతి యెల్ల.

వానరమునుండి యాదిమానవుండు
పరిణమించుట కొక కోటి వత్సరములు
పట్టె; ప్రారంభమాయెను వాని నాగ
రకత ముప్పదివేల వర్షముల నాఁడు.

అది చేతనాణువు జన్మమైన నాఁటి
మాటపటికోట్ల సంవత్సరముల కాలున్
ఏకమూలమునుండి యనేకరూప
వర్గములు భూరిధాత్రిని బరిణమించె.

కలవిషయంబు లెల్ల సరిగ విపులించిన నెన్నికాలమైనా
వలయును; నిందు సంగ్రహ నొక పట్టిక సంక్షిప్తముగా వచించితిం;
తెలియుమా యున్న భూగ్రహము, చెప్పుదు నేను గ్రహిష్ఠ తామతిం
గలుప నమస్కృతుల్ సలిపి కోరి ముందుంపు జెప్పిన్నరీతిగన్.